## ఊరూవాడా శరన్నవరాత్రి శోభ

అమరావతి: అలంకరణలో బాలచాముండికా అమ్మవారు

దుర్గి: బతుకమ్మలకు మహిళల పూజలు

దసరా మహోత్సవాలు ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా ప్రారంభమయ్యాయి. వేకువజామున అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి పూజలు చేశారు. ఆలయాల్లో నిర్వహించిన కుంకుమ పూజలకు మహిళలు పెద్దఎత్తున హాజరయ్యారు. అమ్మవారి దర్శనానికి భక్తులు బారులుదీరారు. ఈ సందర్భంగా దేవాలయాలను విద్యుద్దీపాలతో అలంకరించారు.

- న్యూస్‌టుడే యంత్రాంగం

పిడుగురాళ్ల పట్టణంలో బాలత్రిపురసుందరిదేవిగా కనకదుర్గమ్మ

# అన్యాయాన్ని ఎలుగెత్తి చాటారు

ఈనాడు డిజిటల్, నరసరావుపేట

న్యాయానికి సంకెళ్లు.. నిజాయతీకి సంకెళ్లు.. ధర్మానికి సంకెళ్లు.. నీతికి సంకెళ్లు.. చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసుల్ని ఎత్తివేయాలి.. నినాదాలు ఆదివారం రాత్రి జిల్లాలో మార్మోగాయి. వైకాపా ప్రభుత్వ అరాచక పాలనలో సత్యానికి వధ.. ధర్మానికి చెర.. న్యాయానికి సంకెళ్లు.. అంటూ జిల్లా వ్యాప్తంగా తెదేపా నాయకులు, కార్యకర్తలు చేతికి సంకెళ్లు, నల్లరిబ్బన్లు, తాళ్లు కట్టుకొని ఆదివారం రాత్రి వినూత్నంగా నిరసన తెలిపారు. తెదేపా అధినేత చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ చేపట్టిన న్యాయానికి సంకెళ్లు కార్యక్రమంలో పట్టణాలు, గ్రామాల్లో స్వచ్ఛందంగా మహిళలు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. తెదేపా అధినేత చంద్రబాబుకు తామంతా అండగా ఉన్నామని మద్దతు పలికారు. సైకో పోవాలి.. సైకిల్ రావాలి.. అంటూ తెదేపా శ్రేణులు నినాదాలు చేశారు. న్యాయానికి సంకెళ్లు వేసి 36 రోజులు అయిందని.. జరగని అవినీతికి మాజీ సీఎం చంద్రబాబునాయుడును అరెస్టు చేసి జైలుకు పంపడం న్యాయానికి సంకెళ్లు వేయడమేనని నాయకులు ఉద్ఘాటించారు. పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ సంకెళ్లు వేసుకొని నిరసన తెలిపారు. నూజండ్లలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద స్థానికులు, సత్తెనపల్లిలో ఎన్టీఆర్ భవన్ వద్ద, క్రోసూరులో, రొంపిచర్లలో, శావల్యాపురంలో అచ్చంపేటలో పిడుగురాళ్లలో, మాచర్లలో కారంపూడిలో తెదేపా కార్యకర్తలు, నాయకులు సంకెళ్లతో నిరసన వ్యక్తం చేశారు.

చిలకలూరిపేట పట్టణంలోని తెదేపా కార్యాలయంలో..

### కోటప్పకొండకు ద్విచక్ర వాహనాలతో ప్రదర్శన

చంద్రబాబు క్షేమంగా ఉండాలని పర్చూరు నుంచి కోటప్పకొండ వరకు తెదేపా నాయకులు ద్విచక్ర వాహనాలపై ప్రదర్శన నిర్వహించారు. బాబు కారాగారం నుంచి వెంటనే విడుదల కావాలని కోరుతూ త్రికోటేశ్వరస్వామికి పూజలు చేశారు. చీరాల మండలం వాడరేవులో జనసేన, తెదేపా నేతలతో కలిసి పార్టీ నియోజకవర్గ బాధ్యుడు ఎం.ఎం.కొండయ్య ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. బాపట్ల మండలం నందిరాజుతోటలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, సంగం డెయిరీ డైరెక్టర్ మరీదు వెంకటేశ్వర్లు, నాయకులు ప్రజలను కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు. బాబు ఆరోగ్యం కుదుటపడాలని కోరుతూ అప్పికట్ల చర్చిలో పార్టీ క్లస్టర్ బాధ్యుడు ఇనగంటి గాంధీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

రాజుపాలెం మండలం పెదనెమలిపురిలో..

పెదకూరపాడు: నిరసన తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే శ్రీధర్

- 'న్యాయానికి సంకెళ్లు' కార్యక్రమానికి పోటెత్తిన జనం
- చంద్రబాబుకు మద్దతుగా తెదేపా శ్రేణుల ప్రదర్శనలు

పెదకూరపాడు నియోజకవర్గం కర్లపూడి గ్రామంలో సర్పంచి పద్మజ రామారావు ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పఠనం చేశారు. వినుకొండ నియోజకవర్గం ఈపూరు మండలం ఉప్పరపాలెం నుంచి కొచ్చర్ల అంకాల పరమేశ్వరి అమ్మవారి ఆలయం వరకు తెదేపా శ్రేణులు పాదయాత్రగా వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నరసరావుపేట అర్బన్: ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిరసన తెలియజేస్తున్న అరవిందబాబు తదితరులు

పిడుగురాళ్ల: నిరసన తెలుపుతున్న తెదేపా నాయకులు

గురజాలలో...

అచ్చంపేట మండలం కోనూరులో నిరసన

కారంపూడిలో..

**బాబు క్షేమంగా ఉండాలని పూజలు:** తమ అధినేత చంద్రబాబు క్షేమంగా ఉండాలని, ఆరోగ్యంగా బయటకు రావాలని కోరుతూ తెదేపా నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఆలయాలు, మసీదులు, చర్చిల్లో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేశారు. మరోవైపు ఇంటింటికి వెళ్లి జగన్ కుట్ర, చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసిన తీరును ప్రజలకు వివరించారు. చంద్రబాబు ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, జైలులో కనీస సౌకర్యాలు కల్పించడం లేదని, ఏదైనా జరిగితే అందుకు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వయసుతో సంబంధం లేకుండా 99 ఏళ్ల అక్కినపల్లి చినకోటయ్య దాచేపల్లిలో జరిగిన రిలే నిరాహార దీక్షలో పాల్గొని బాబుకు మద్దతు పలికారు. తమ అధినేత బయటకు వచ్చేంత వరకూ నిరసన దీక్షలు కొనసాగిస్తామని నరసరావుపేట తెదేపా ఇన్‌ఛార్జి అరవింద్‌బాబు అన్నారు. బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా జొన్నలగడ్డ గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం దీక్షలో కూర్చున్నారు. బాబు త్వరగా విడుదల కావాలని కోరుతూ

సత్తెనపల్లి: మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో..

నూజండ్ల ఎన్టీఆర్ విగ్రహం వద్ద ..

## 'ఓపీఎస్ పునరుద్ధరిస్తేనే మద్దతు'

**గుంటూరు:** ఓపీఎస్ (పాత పింఛను విధానం)ను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన అనంతరం మోసపూరితంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ఏపీ సీపీఎస్ఈఏ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గౌరవ సలహాదారు కరి పార్థసారథి అన్నారు. నగరంలోని జలవనరుల శాఖ కార్యాలయంలో సీపీఎస్ఈఏ గుంటూరు, పల్నాడు జిల్లాల నూతన కార్యవర్గాల ఎన్నిక ఆదివారం జరిగింది. ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించిన పార్థసారథి మాట్లాడుతూ చాలా రాష్ట్రాల్లో 'ఓట్ ఫర్ ఓపీఎస్' క్యాంపెయిన్ కొనసాగుతోందని, ఎవరైతే ఓపీఎస్‌ను పునరుద్ధరిస్తామంటారో వారికే వచ్చే ఎన్నికల్లో మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

## ప్రశాంతంగా ఎస్సై రాతపరీక్షలు

**గుంటూరు నేరవార్తలు:** ఎస్సై ఉద్యోగాలకు దరఖాస్తు చేస్తున్న అభ్యర్థులకు శని, ఆదివారం నిర్వహించిన ప్రధాన రాత పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. రేంజ్ పరిధిలోని గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు సంబంధించి 7145 మంది అభ్యర్థులకు గుంటూరు నగర పరిధిలోని 14 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. అభ్యర్థుల హాల్ టికెట్, గుర్తింపు కార్డులు పరిశీలించి అభ్యర్థులను లోపలికి పంపించారు. ఆదివారం ఉదయం పేపరు-3కు 6,998 మంది, మధ్యాహ్నం పేపరు-4కు 6,997 మంది హాజరయ్యారు. రేంజ్ ఐజీ పాలరాజు, గుంటూరు, పల్నాడు, బాపట్ల ఎస్పీలు ఆరిఫ్ హఫీజ్, రవిశంకర్‌రెడ్డి, వకుల్‌జిందాల్, నోడల్ అధికారి ఏఎస్పీ సుప్రజలు ఆయా కేంద్రాలను తనిఖీ చేశారు.

గుంటూరు: అభ్యర్థులను తనిఖీ చేసి లోపలికి పంపిస్తున్న పోలీసులు

## ఈవీఎంలు పరీక్షించేందుకు చర్యలు తీసుకోండి: కలెక్టర్

**నరసరావుపేట అర్బన్:** 2024లో నిర్వహించే ఎన్నికల్లో వినియోగించే ఈవీఎం, వీవీ ప్యాట్‌లను మొదటి దశ తనిఖీ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని ఎన్నికల అధికారులను కలెక్టర్ శివశంకర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఆదివారం ఈవీఎం, వీవీ ప్యాట్‌ల పనితీరుపై తహశీల్దార్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 16 నుంచి నవంబరు 20 వరకు మొదటి దశ తనిఖీలు ఉంటాయని, అందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులను అనుమతిస్తామని చెప్పారు. ప్రతి రోజూ ఉదయం 9 నుంచి రాత్రి 7 వరకు తనిఖీ చేసుకునేందుకు వీలుంటుందన్నారు. 24 టేబుళ్లు ఏర్పాటు చేస్తామని, ప్రతి టేబుల్ వద్ద డిప్యూటీ తహశీల్దార్, పంచాయతీ కార్యదర్శి, కంప్యూటర్ ఆపరేటర్ ఉండాలని చెప్పారు. ఆయా రాజకీయపార్టీల జిల్లా అధ్యక్షుల నుంచి ఫొటోలతో కూడిన అధికారిక లేఖలు తెచ్చిన వారినే అనుమతిస్తామన్నారు. ఇది సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని, బందోబస్తు కూడా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డీఆర్వో వినాయకం, ఆర్డీవో శేషి రెడ్డి, డ్వామా పీడీ జోసెఫ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్ పక్కన అధికారులు

## 'జగన్ స్వార్థ ప్రయోజనాలకు రాష్ట్ర భవిష్యత్తు బలి'

**తుళ్లూరు, న్యూస్‌టుడే:** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్ర భవిష్యత్తును బలి పెడుతున్నారని గుంటూరుకు చెందిన హైకోర్టు న్యాయవాది చిగురుపాటి రవీంద్రబాబు అన్నారు. మూడు రాజధానుల నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ అమరావతిలో అన్నదాతలు చేస్తున్న నిరసనలు ఆదివారానికి 1,398వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా అనంతవరం శిబిరాన్ని సందర్శించిన రవీంద్రబాబు మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు చేసి దేశానికి స్వాతంత్ర్యం తీసుకు వచ్చిన సమరయోధుల త్యాగాలకు పాలకులు విలువ లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# తాగునీరో.. జరగన్న!

ఈనాడు డిజిటల్, నరసరావుపేట, నూజండ్ల, బొల్లాపల్లి, వెల్దుర్తి, గురజాల గ్రామీణ న్యూస్‌టుడే

- అక్టోబరులోనే పల్నాట పల్లెల్లో నీటి కష్టాలు
- సాగర్ జలాలతో నింపని రక్షిత నీటి చెరువులు
- బోర్లుకు కనీస మరమ్మతులు చేయక జనం అవస్థలు

**జిల్లాలో** నీటి కష్టాలు అప్పుడే మొదలయ్యాయి. ఓవైపు వర్షాభావ పరిస్థితులతో భూగర్భ జలం అడుగంటడం, మరోవైపు నీటి పథకాల నిర్వహణలో యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పల్లె వాసులకు నీటి కోసం పాట్లు తప్పడం లేదు. వినుకొండ, మాచర్ల, గురజాల నియోజకవర్గాల్లో తాగునీటి కోసం జనం రోడ్లెక్కి ధర్నాలు చేస్తున్నారు. తాజాగా దాచేపల్లిలో జాతీయ రహదారిపై తాగునీటి కోసం స్థానికులు బిందెలతో నిరసన తెలిపారు. ప్రభుత్వం బోర్లుకు కనీసం మరమ్మతులు చేయకపోవడంతో జనం బిందెలు పుచ్చుకొని వ్యవసాయ బోర్లు వద్దకు, నీటి చెలమల వద్దకు వెళ్తున్నారు. ఇప్పటికైనా యంత్రాంగం మేల్కొని గుక్కెడు నీటిని అందించాలని పల్నాడు వాసులు కోరుతున్నారు.

నూజండ్ల మండలం పువ్వాడ గ్రామం గుండ్లకమ్మ నదీ సమీపంలో చెలమల నుంచి నీటిని తోడుతున్న మహిళ

**జులై** నెలాఖరులో సాగర్ జలాలు విడుదల చేసినప్పటికీ అధికారులు, నీటి పథకాల నిర్వహణలో నిర్లక్ష్యంతో నూజండ్ల మండలంలో రక్షిత నీటి చెరువులకు నీరు చేరలేదు. వచ్చిన నీరు కాస్త చేపల చెరువులు నింపుకొన్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వెరసి తాగునీరు లేక మండల ప్రజలు అల్లాడిపోతున్నారు.

**11** గ్రామాలకు తాగునీటిని అందించాల్సిన రవ్వారం రక్షిత నీటి చెరువు ఒట్టిపోవడంతో రవ్వారం, తిమ్మాపురం, గాంధీనగరం, రాముడుపాలెం, బుర్రిపాలెం, రెడ్డిపాలెం, మేకపాడు తదితర గ్రామాలలో తాగునీటి సమస్య తీవ్రమైంది. రక్షితనీటి చెరువు కాస్త పశువులకు ఆవాసంగా మారిపోయింది.

గుండ్లకమ్మ నది నుంచి బిందెలతో తాగునీటిని మోసుకెళ్తున్న వినుకొండ మండలం అందుగుల కొత్తపాలెం గ్రామస్థులు (పాతచిత్రం)

**గుండ్లకమ్మ** నది ఎండిపోవడంతో ఉప్పలపాడు, నాగిరెడ్డిపల్లె, త్రిపురాపురం, తెల్లబాడు, అన్నారం కొండప్రోలు, ఐనవోలు తదితర గ్రామాల పథకాలు సక్రమంగా పని చేయడం లేదు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు నదిలో చలమల నుంచి తాగునీరు తోడుకొంటున్నారు. యోగిరెడ్డిపల్లె, చింతలచెరువు, ముక్కెళ్లపాడు, లింగముక్కపల్లె తదితర గ్రామాలు తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నాయి.

### ఎమ్మెల్యే పిన్నెల్లి సొంత మండలంలో దాహం కేకలు

మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సొంత మండలం వెల్దుర్తిలో గుక్కెడు నీరు దొరకని దుర్భర పరిస్థితి. కళ్ల ముందు కృష్ణా జలాలు కనిపిస్తున్నా చుక్కనీరు వినియోగించుకోలేని దుస్థితి. ఎండా కాలంలో ఉండే తాగునీటి సమస్య అక్టోబర్‌లోనే మొదలైందని, గత పదేళ్లలో చూడలేదని మండల వాసులు చెబుతున్నారు. అరకొరగా వస్తున్న రైతుల సొంత బోర్ల నుంచి పల్లె వాసులు నీటిని కొనుగోలు చేస్తూ దాహం తీర్చుకుంటున్నారు. వెల్దుర్తి మండలంలోని మండాది, వెల్దుర్తి, శిరిగిరిపాడు, మిట్టమీదపల్లె, రచ్చమల్లపాడు, పిచ్చయ్యబావితండా, వజ్రాలపాడుతండా, నేవానాయక్‌తండా, లోయపల్లి, గ్రామాలలో తాగునీటి సమస్య అధికంగా ఉంది. గతంలో జెర్రిబాగు తాగునీటి ఎత్తిపోతల పథకానికి రూ.పది కోట్లపైగా నిధులు వెచ్చించినా, పర్యవేక్షణ లోపంతో అటకెక్కింది. గ్రామాల్లో బోర్లకు మరమ్మతులు చేయడం లేదు. అధికారులను అడిగితే నిధులు లేవని సమాధానమిస్తున్నారు.

**పమిడిపాడుపాడు** బ్రాంచ్ కెనాల్‌కు నీరు విడుదల చేసినప్పటికి దాని పరిధిలోని జమ్మలమడక, మోదెపల్లి, త్రిపురాపురం, ముక్కెళ్లపాడు తదితర మేజర్లకు నీరు వెళ్లినా అవి కాస్త రక్షిత నీటి చెరువులకు చేరలేదు. దీంతో ఫ్లోరైడ్ కాలుష్యం ఉన్న బోరు, బావి నీరు తాగక తప్పడం లేదు. ఈ నెలలో మరోసారి సాగర్ నుంచి తాగునీటి కోసం నీరు వదిలారు. ఈసారైనా చెరువులను నింపుతారా? అని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

**ములకలూరు** పథకం నిర్వహణకు ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో మరమ్మతులంటూ ఏళ్ల తరబడి నీరు ఇవ్వలేని పరిస్థితి కొనసాగుతోంది. పువ్వాడ గ్రామస్థులు గుండ్లకమ్మ నదిలోని చలమల నీరు తెచ్చుకుంటున్నారు. జడ్డావారిపాలెం, గురపనాయుపాలెం పథకాలు నీరు అడుగంటిపోవడంతో పాటు నిర్వహణ లేక తాగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చింది.

### పొలం నుంచి నీరు తెచ్చుకుంటున్నాం

మా తండాలో తాగునీటి సమస్య అధికంగా ఉంది. పంచాయతీ బోరు నీరు రాక మూలనపడింది. మోటారుకు మరమ్మతులు చేయడం లేదు. ఇంటి అవసరాల నిమిత్తం నీటి కోసం పొలాల వద్దకు వెళ్తే రైతులు రానివ్వట్లేదు. మా పొలంలోనే నీరు పారట్లేదని చెబుతూ పంపేస్తున్నారు. ఎన్నిసార్లు అధికారులు, ప్రజాప్రతినిధులు వద్దకు తిరిగినా లాభం లేకుండా పోయింది.

- తులసీనాయక్, వజ్రాలపాడుతండా

(c) eenadu

# కొప్పునూరులో శిలాయుగం అవశేషాలు

అవశేషాలు పరిశీలిస్తున్న పురావస్తు పరిశోధకుడు ఈమని నాగిరెడ్డి.. బయల్పడిన శిలాయుగ అవశేషాలు

**కొప్పునూరు(మాచర్లగ్రామీణ), న్యూస్‌టుడే:** క్రీ.పూ 4వేల ఏళ్ల నాటి శిలాయుగపు చిత్రకళ అవశేషాలు మాచర్ల మండలం కొప్పునూరు పొలిమేరల్లో వెలుగు చూశాయని పురావస్తు పరిశోధకుడు, ఫ్లీచ్‌ఇండియా ఫౌండేషన్ సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి తెలిపారు. పురాతన అవశేషాలు, వారసత్వ కట్టడాలపై స్థానికులకు అవగాహన కల్పించేందుకు మాచర్లకు చెందిన రచయిత పావులూరి సతీష్, బుద్ధవనం అధికారి డీఆర్ శ్యాంసుందరరావు తదితరులతో కలసి ఆదివారం ఈ ప్రాంతాన్ని సందర్శించారు. వాగు ప్రాంతంలో శిలాయుగపు రాతి ఆవాసపు గోడపై దుప్పి చిత్రం కనిపించిందన్నారు. కొత్తరాతి యుగపు ప్రజలు నిత్యం వాడే రాతి పనిముట్లతో రాతి దరియ కప్పుపై ఈ బొమ్మను తీర్చిదిద్దారన్నారు. దీనికి కొద్ది దూరంలోనే కొత్త రాతియుగపు రాతి పనిముట్లు తయారు చేసుకున్న ఫ్యాక్టరీ స్థలం ఉందని చెప్పారు. వీరుల వాగులో ఉన్న మరో రాతి ఆవాసంపై తెల్లజిగురు రంగుతో ముద్రించిన రెండు చేతి ముద్రలు ఉన్నాయన్నారు. సమీప పొలాల్లో ఇనుప యుగపు సమాధుల వల్ల ఈ చేతి ముద్రలు క్రీ.పూ వేయి సంవత్సరాల నాటివని చెప్పారు. వాగు బయట పొలాల్లో శాతవాహన కాలపు ఇటుకలు, మట్టిపాత్రల అవశేషాలను గుర్తించామన్నారు. కొప్పునూరు గ్రామానికి శిలాయుగం నుంచి శాతవాహన కాలం వరకు చరిత్ర ఉందన్నారు. ఈపురావస్తు ఆధారాలను కాపాడుకొని భవిష్యత్తు తరాలకు అందించాలని శివనాగిరెడ్డి కోరారు.

## 'ప్రజా వ్యతిరేకత తట్టుకోలేక కేసుల డ్రామా'

**యడ్లపాడు, న్యూస్‌టుడే :** రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే జగన్‌మోహన్‌రెడ్డి ఆధారాలు లేని కేసులో చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయించారని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. మండలంలోని బోయపాలెంలో తెదేపా ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన 'బాబుతో నేను, భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చంద్రబాబు, లోకేశ్‌కు లభిస్తున్న ప్రజాదరణ చూసి తట్టుకోలేక జగన్‌మోహన్‌రెడ్డి కేసుల డ్రామాకు తెరలేపారని చెప్పారు. ఒక్కఛాన్స్ పేరుతో ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిన సీఎం అరాచకాలు పరాకాష్ఠకు చేరాయని మండిపడ్డారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి హామీలను అమలు చేయకుండా ప్రజలను నిలువునా మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ముస్లిం కాలనీలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షేక్ మదార్‌సాహెబ్, మస్తాన్‌వలి కుటుంబాలకు చెందిన 12 మంది వైకాపా నుంచి తెదేపాలో చేరారు. పార్టీ నేతలు కామినేని సాయిబాబు, తేళ్ల సుబ్బారావు, నెల్లూరి సదాశివరావు, కందిమళ్ల రఘురామారావు, మద్దూరి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు చేసిన తెదేపా కార్యకర్తలు

పాదయాత్ర చేస్తున్న ఉప్పరపాలెం తెదేపా శ్రేణులు

**ఈపూరు, న్యూస్‌టుడే :** చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని ఉప్పరపాలేనికి చెందిన తెదేపా కార్యకర్తలు గ్రామం నుంచి పాదయాత్రగా కొచ్చెర్ల వెళ్లి పరమేశ్వరీ అమ్మవారి దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, మండల అధ్యక్షుడు తిరుమలశెట్టి బాలయ్య, గోపువారిపాలెం సర్పంచి శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, కూరాకుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంజినీరు ఉద్యోగ సంఘ రాష్ట్ర కార్యవర్గం

ప్రమాణం చేసిన నూతన కార్యవర్గ నాయకులు

**నరసరావుపేట టౌన్, న్యూస్‌టుడే :** ఏపీ ఇంజినీరింగ్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షునిగా కలందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నరసరావుపేటలోని లింగంగుంట్ల ఎన్నెస్పీ కార్యాలయ ప్రాంగణంలో రాష్ట్ర కార్యవర్గ ఎన్నికను ఆదివారం నిర్వహించారు. ఉపాధ్యక్షుడిగా నర్రా నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా గౌరీ నాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శరత్ కుమార్, కోశాధికారిగా సీహెచ్ కొండారెడ్డితో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. వారిని సభ్యులు సన్మానించారు.

## ఎరుకల సంక్షేమ సంఘ అధ్యక్షుడిగా దేవరకొండ

**నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే :** ఎన్జీవోహోంలో ఆదివారం ఏపీ ఎరుకుల ప్రజా సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు దేవరకొండ శంకరరావు, రాష్ట్ర నేతలు కట్టా రామాంజనేయులు, గరిక శ్రీనివాసరావు పర్యవేక్షించారు. జిల్లా అధ్యక్షుడిగా మెమేడా పోతురాజు, ప్రధాన కార్యదర్శిగా మొగిలి వీర్ల అంకమ్మ, కోశాధికారిగా మొగిలి వెంకట్రావును ఎన్నుకున్నారు. బాపట్ల జిల్లా అధ్యక్షుడు పేరం సాంబశివరావు, కుంబా చినముత్తయ్య, కుంబా అంజయ్య, సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కుటుంబసభ్యులు మరియు ఆత్మీయులు

| | |
|---|---|
| గోనుగుంట్ల బ్రదర్స్ శ్రీ గాయత్రి మార్ట్ | GRB ఇన్‌ఫ్రా డెవలపర్స్ శ్రీ గాయత్రి గ్లోబల్ కార్గో |
| సాతులూరి వెంకట్రావు ఫ్యామిలి | యెల్లినేడి రమేష్ ఫ్యామిలి |
| నల్లూరి బ్రహ్మారావు ఫ్యామిలి | దుగ్గినేని నరసింహారావు ఫ్యామిలి |
| కూరపాటి గోపి ఫ్యామిలి | గోనుగుంట్ల ఉమాపతి ఫ్యామిలి |
| కమ్మ హనుమంతరావు ఫ్యామిలి | జాగర్లమూడి రవి ఫ్యామిలి |
| రావిపాటి బ్రదర్స్ ఫ్యామిలి & యెల్లినేడి బ్రదర్స్ ఫ్యామిలి | గోనుగుంట్ల రజినిరాంబాబు ఫ్యామిలి |


# టెండర్ వేసేవాళ్లే లేరే!

- రహదారి పనులకు ముందుకు రాని గుత్తేదారులు
- రాష్ట్ర ప్రభుత్వ బిల్లుల మంజూరుపై అనుమానం

ఒకపుడు ప్రభుత్వ అభివృద్ధి పనులకు టెండర్ జరిగితే టెండర్లు వేసే కార్యాలయం వద్ద ఓ సంతలా ఉండేది. గుత్తేదారులు గుంపులు, గుంపులుగా కనిపించేవారు. టెండర్ దక్కించుకునేందుకు బెదిరింపులు, బుజ్జగింపులు, కొంత డబ్బులు చెల్లించే పరిస్థితి ఉండేది. ప్రస్తుత వైకాపా ప్రభుత్వ హయాంలో ఆ పరిస్థితి రివర్స్ అయింది. రండి బాబు రండి అంటూ గడువు పొడిగిస్తున్నా.. ఒక్కరూ ముందుకు రావడం లేదు. కారణం ఇప్పటికే చేసిన పనులకు రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు పలు చోట్ల చెల్లించకపోవడం, ఇపుడు చేసినా బిల్లు వస్తుందో రాదో అన్న అనుమానం. ఇలా రహదారుల పనులకు గ్రహణం పట్టింది.

**వినుకొండ, చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే**

పుల్ డెప్త్ రిక్లమేషన్ (ఎఫ్‌డీఆర్) సాంకేతిక పరిజ్ఞానంతో యాన్యుటీ విధానంలో తలపెట్టిన రహదారుల నిర్మాణానికి గుత్తేదారులు ముందుకు రావడం లేదు. బిల్లుల చెల్లింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వంపై నమ్మకం లేక టెండర్ వేయడం లేదు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఆర్‌అండ్‌బీ శాఖకు చెందిన 13 రాష్ట్ర, జిల్లా ప్రధాన రహదారులకు రెండు వేర్వేరు ప్యాకేజీలుగా టెండర్ పిలిస్తే స్పందన లేక.. ఈనెల మొదటి వారం వరకు రెండుసార్లు గడువు పొడిగించినా ఒక్కరూ పాల్గొనలేదు. పునః నిర్మాణ పనుల ఇలా ఉంటే ఇప్పుడున్న గుంతలకు ప్యాచ్‌లు వేయడానికి సర్కార్ అనుమతి ఇవ్వడం లేదు. దీంతో ఈ రోడ్ల గతి ఇంతే అని ప్రజలు పాలకులపై దుమ్మెత్తి పోస్తున్నారు.

మెత్తటి నేలల్లో రోడ్లు నిర్మిస్తున్నా.. వర్షాలు పడినా రోడ్లు త్వరగా దెబ్బతింటున్నందున ఈ సమస్య పరిష్కారానికి రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ (ఆర్‌డీసీ) ద్వారా ఎఫ్‌డీఆర్ సాంకేతికతతో రోడ్ల పునర్నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో పాత రోడ్డును 300 మిల్లీమీటర్ల తోతు వరకు తొలగించి సిమెంట్, ఎమ్యల్షన్ అనే ఎడెన్ రసాయనంతో చేసిన మిశ్రమాన్ని రోడ్డు, గ్రావెల్ వ్యర్థాల మిక్స్‌తో కలిసి వేస్తారు. ఈ రహదారి 15 ఏళ్లపాటు ఉంటుందని నమ్మకం పెట్టుకున్నారు. పైలట్ ప్రాజెక్టుగా తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గంలో గజ్జవరం నుంచి హకుంపేట వరకు నిర్మించిన రహదారిని చూసి నిపుణులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖకు చెందిన వెయ్యి కిలోమీటర్లు ఈ పద్ధతిలో నిర్మించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్క వరుస రహదారికి కిలోమీటరుకు రూ.80 లక్షలు, రెండు అయితే రూ.1.40 కోట్లతో అంచనాలు వేసి ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన ఆగస్టులో టెండర్లు పిలిచారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలోని వివిధ రహదారులకు రూ.120.50 కోట్లకు టెండర్ పిలిస్తే ఒక్కరూ బిడ్ దాఖలు చేయలేదు.

గుంతలతో వినుకొండ - కొప్పెరపాడు రాష్ట్ర రహదారి

**రాష్ట్ర ప్రధాన రహదారుల అంచనా వ్యయం రూ.65.50 కోట్లు**

| రహదారి పేరు | కిలోమీటర్లు |
|---|---|
| పొన్నూరు – కాకుమాను | 8 |
| గుంటూరు – పరుచూరు | 13 |
| బాపట్ల – పెదనందిపాడురోడ్డు | 2 |
| వినుకొండ – కొప్పెరపాడురోడ్డు | 21 |
| తెనాలి – చందోలు | 10 |

**జిల్లా ప్రధాన రహదారుల అంచనా వ్యయం : రూ.57 కోట్లు**

| రహదారి పేరు | కిలోమీటర్లు |
|---|---|
| గుంటూరు– వట్టిచెరుకూరు | 5 |
| వింజనంపాడు– పల్లపాడు | 3 |
| పొండ్రపాడు– వరగాని రోడ్డు | 5 |
| సాతులూరు– మురికిపూడి | 15 |
| కట్టుబడివారిపాలెం– కమ్మవారిపాలెం | 13 |
| రేపల్లె–తుమ్మల– గంగడిపాలెం | 7 |
| కూచిపూడి– సంగంజాగర్లమూడి | 8 |
| బాపట్ల– పెదనండిపాడు | 9 |

**నిర్వాహణకు అనుమతి లేదు**

రహదారుల నిర్వహణకు అనుమతి లేనందున గుంతలు పూడ్చడానికి ఇప్పుడు అవకాశం లేదు. ఎఫ్‌డీఆర్ పద్ధతిలో కొత్త నిర్మాణాలకు టెండర్ పిలిచినా ఎవరూ రానందున వాటిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. అప్పటి వరకు మా స్థాయిలో చేసేది ఏమీ లేదు.

**- గోపికృష్ణ, ఆర్‌అండ్‌బీ, డీఈఈ, వినుకొండ**

## అక్షరజ్ఞానం పంచిన విమలామేరి

### క్రైస్తవ సన్యాసినిగా జీవితం త్యాగం

**వినుకొండ, బొల్లాపల్లి, న్యూస్‌టుడే :** ఏడున్నర దశాబ్దాల క్రితం అడవి అంచునున్న మారుమూల పల్లెలో పేద కుటుంబంలో పుట్టి అక్షరం ఆధారంగా ఎదిగి క్రైస్తవ సన్యాసినిగా చివరి వరకు జీవితాన్ని గడిపి పలువురు మన్ననలు పొందిన ఆడబిడ్డ విమలామేరి. ఆమె స్వగ్రామం బొల్లాపల్లి మండలం రెడ్డిపాలెం కాగా తల్లిదండ్రులు మొగిలి చిన్నప్ప, ఇన్యాసమ్మకు ఏడుగురు సంతానం. స్వాతంత్ర్యానికి పూర్వమే ఆ గ్రామంలో క్యాథలిక్ చర్చి ఆధ్వర్యంలో నిర్వహించే పాఠశాలలో అక్షరాలు నేర్చుకొని ఏడో ఏట గుంటూరులోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో చేరి అక్కడే పదో తరగతి పూర్తి చేశారు. ఇంటర్ నుంచి మిషనరీలో చేరి డిగ్రీ, బీఈడీ పూర్తి చేశారు. సన్యాసినిగా మారిన ఆమె ఉపాధ్యాయ చివరి వరకు వృత్తిలో కొనసాగారు. భద్రాచలం, ఏటూరు నాగారం తదితర ప్రాంతాల్లో పనిచేసి ఉద్యోగ విరమణ తర్వాత విశాఖపట్నం సమీపంలోని భీమిలిలో విశ్రాంతి తీసుకుంటూ ఏడు పదులు వయసు దాటిన ఆమె ఆదివారం మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న గ్రామస్థులు ఆమె అంత్యక్రియల్లో పాల్గొనేందుకు విశాఖకు బయలుదేరి వెళ్లారని గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు ప్రకాశరావు తెలిపారు. విమలామేరి ఆత్మకు శాంతి కలగాలని స్వగ్రామం రెడ్డిపాలెంలో చర్చిలో ఫాదర్ తంబిరాజు ఆధ్వర్యంలో గ్రామస్థులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## క్రికెట్ పోటీల్లో డీఆర్ఎం జట్టు విజయం

**గుంటూరు రైల్వే, న్యూస్‌టుడే:** గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలో తొలిసారి నిర్వహించిన డీఆర్ఎం కప్ క్రికెట్ పోటీల్లో డీఆర్ఎం జట్టు విజయం సాధించింది. రైల్ విహార్ క్రీడా మైదానంలో ఆదివారం డీఆర్ఎం, పల్నాడు పోలీసు జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా జరిగింది. నిర్ణీత ఓవర్లలో పల్నాడు పోలీసు జట్టు ఏడు వికెట్లు నష్టపోయి 110 పరుగులు సాధించింది. అనంతరం బ్యాటింగ్‌కి దిగిన డీఆర్ఎం జట్టు 12.4 ఓవర్లలోనే నాలుగు వికెట్లు కోల్పోయి 111 పరుగులు సాధించి కప్పు గెలుచుకుంది. అదే విధంగా బ్యాడ్మింటన్ పోటీల్లో విజయసాయి రెడ్డి, జితేంద్ర జట్టు, వాలీబాల్‌లో యూనిక్ స్పోర్ట్స్ వరల్డ్ జట్లు గెలిచాయి. మండల రైల్వే అధికారి రామకృష్ణ, సెంట్రల్ జీఎస్టీ కమిషనర్ సాధు నరసింహారెడ్డి విజేతలకు షీల్డ్‌లతోపాటు నగదు బహుమతులను అందజేశారు.


EENADU e Classifieds

BUSINESS SERVICES

**బంగారం బ్యాంకులలో/ఏ** ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 91699 22299.

**WORK FROM** HOME: స్త్రీలు, పురుషులు (Age 18 to 50) మా కంపెనీకి మీ ఇంటి దగ్గర నుంచి పనిచేస్తూ రూ॥ 18 వేల నుండి 30 వేల వరకు సంపాదన ✆ 91777 36926.

EDUCATION

**ఉచిత హాటల్** మేనేజ్‌మెంట్ కోర్సు ప్రీ యూనిఫామ్, బుక్స్, కంప్యూటర్ కోర్సులు. ప్రీ వసతి, భోజనం. ప్రముఖ స్టార్ హోటల్స్‌లో ఉద్యోగాలు. ఒక సం॥ తరువాత విదేశాలలో ప్లేస్‌మెంట్. 89191 70674, 89782 36754.

SPOKEN ENGLISH

**Free Spoken** English and Hand Writing Classes, VI-XII, YVR Victory Academy, Opp: Koritepadu Park, Guntur. 91103 46343.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-

5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-

ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

FINANCIAL SERVICES

**వ్యక్తిగత, వ్యవసాయ,** వ్యాపార ప్రాపర్టీ కొరకు అతి తక్కువ వడ్డీతో రుణాలు. సిబిల్ అవసరం లేదు. NPA కూడా దరఖాస్తు. డాల్ఫిన్ ఫైనాన్స్, రాజన్ ✆ 84379 24006.

REAL ESTATE

**ఊటీలో అగ్రికల్చరల్** ల్యాండ్స్ అమ్మకానికి కలదు. కనీసం 1 ఎకరా. మా పరిధిలో సాగు చేస్తూ సంవత్సరానికి 10 లక్షలు వరకు మీకు లీజు ఆదాయం. ✆ 99441 31155.

PLOT FOR SALE

**గుంటూరు RTC** కాలనీ నందు స్కూల్ బిల్డింగ్ కొరకు 1000 చ॥గ॥ల స్థలం కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 75692 08344.

JOBS

**Required Female** Graduates from English Medium with Computer Knowledge to work at Lakshmipuram, Guntur. Ph: 77026 98764.

**Surya** Decoproducts Wanted Lab Asst./ QC Chemist B.Sc. Chemistry/ M.Sc. Chemistry Exp. 3 to 5 Years From Paint Industry. Cont: 96000 91113.

**గుంటూరులో ప్రముఖ** రియల్ ఎస్టేట్ ఆఫీస్ నందు పనిచేయుటకు అనుభవమున్న అకౌంటెంట్ (M/F) మరియు రిసెప్షనిస్ట్ (F) కావలెను. ✆ 93984 58989.

**గుంటూరు నందు** ప్రముఖ ప్రయివేట్ కంపెనీలో పనిచేయుటకు మానుఫాక్చరింగ్ కంపెనీలో 2-3 సం.ల అనుభవం గల ఇద్దరు చార్టర్డ్ అకౌంటెంట్లు & ఇద్దరు జూనియర్ అకౌంటెంట్లు అర్జెంటుగా కావలెను. అర్హత కలిగినవారు ఈ క్రింది నంబర్లలో సంప్రదించగలరు. ✆ 73311 33696 / 94402 18547.

**మచిలీపట్నంలో పోర్టు** మరియు మెడికల్ కాలేజి దగ్గర Installment పద్ధతిలో Plots కలవు. నెలకు 10,000/- మాత్రమే. గుంటూరు ఆఫీస్ నందు మార్కెటింగ్ చేయుటకు Agents కావలెను. సం॥ ✆ 85010 75109.

**రామకృష్ణ గ్రూపు** (AP No.1), VJA, Hyd. శ్రీమంతుల ఇళ్లలో వృద్ధుల సేవకు, ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్స్ కావలెను. బోర్డింగ్. 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్ 5,000/- ✆ 62812 08600, 62812 08656.

**క్యాంపస్ ఇన్‌ఛార్జులు,** హాస్టల్ ఇన్‌ఛార్జులు, వార్డెన్స్‌గా పనిచేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. జీతం : 10000/- నుండి 18000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజనం, వసతి కల్పించబడును) విద్యార్హతలు : Inter above, వయస్సు : 23+, పనిచేయు స్థలం : మాస్టర్ మైండ్స్, గుంటూరు. సంప్రదించండి: 89781 80859.

**గుంటూరు, ఆటోనగర్,** HP పెట్రోల్ బంక్ నందు పనిచేయుటకు మేనేజర్/ సూపర్‌వైజర్స్ కావలెను. ✆ 77996 89889, 80745 46302.

**హరేకృష్ణ హాంకేర్** హైదరాబాద్ నందు వృద్ధులను/ పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. ✆ 96402 58899, 96404 68899.

**ITI / Diploma** చేసిన విద్యార్థులకు అగ్రికల్చర్ డ్రోన్ Pilot/ Co-Pilot గా పర్మినెంట్ ఉద్యోగ అవకాశం. ఎంపిక చేసిన అభ్యర్థులకు కంపెనీ ఖర్చుతో Pilot గా శిక్షణ ఇప్పించబడును. డ్రోన్ పైలట్‌గా అనుభవం ఉన్నవారు కూడా సంప్ర దించాల్సిన నెంబర్: 85838 58370, 85838 58375.

**గుంటూరు, అరండల్‌పేట** నందు త్వరలో ప్రారంభం కానున్న "ఫ్యాబ్రిక్ డిజైనర్ షోరూం" నందు కంచిపట్టు శారీస్, డిజైనర్ ఫ్యాబ్రిక్స్ & మ్యాచింగ్స్, మెన్ షూటింగ్ & షర్టింగ్ విభాగాల యందు అనుభవం కలిగి వాక్ చాతుర్యం గల యువతీయువకులు కావలెను. సంప్ర: ✆ 90309 06032.

MEDICAL

**మెడ్‌ప్లస్ ఫార్మసీ** బాపట్ల జిల్లాలోని రేపల్లె, బాపట్ల, గుంటూరు యందు మెడికల్ షాప్‌లో పనిచేయుటకు ఫార్మాసిస్ట్ (PCI కలిగినా) D/B/M ఫార్మసీ మరియు మెడికల్ షాప్‌లో అనుభవం గలవారు కావలెను. Ph: 84980 62399, 76600 05077.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541


## రహదారి ప్రమాదం.. విద్యార్థి దుర్మరణం

హేమంత్ శివసాయి (పాతచిత్రం)

**మాచవరం, న్యూస్‌టుడే:** ఆటోను ఢీకొన్న ఘటనలో విద్యార్థి మృతిచెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. పిడుగురాళ్ల పట్టణానికి చెందిన సూరె హేమంత్ శివసాయి(15), ఫణీంద్ర స్థానిక ప్రైవేట్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నారు. స్నేహితుడి వద్ద పుస్తకాలు తీసుకునేందుకు ఆదివారం సాయంత్రం ఇద్దరూ ద్విచక్ర వాహనంపై పిల్లుట్ల వచ్చారు. తిరుగు ప్రయాణంలో పిడుగురాళ్ల నుంచి పిల్లుట్ల వస్తున్న ప్రయాణికుల ఆటో వెనుకభాగాన్ని వీరు పిల్లుట్ల- కొత్తగణేశునిపాడు మార్గంలో ఢీకొన్నారు. దాంతో ఇద్దరికి గాయాలు కావడంతో, వెంటనే క్షతగ్రాతులను పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శివ సాయి ప్రాణాలు విడిచాడు. ఫణీంద్రకు చికిత్స అందిస్తున్నారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని, వివరాలు సేకరించారు.

## విద్యుదాఘాతంతో బాలుడి మృతి

యశ్వంత్ (పాత చిత్రం)

**అచ్చంపేట, న్యూస్‌టుడే:** ఓర్వకల్లులో విద్యుదాఘాతంతో ఓ విద్యార్థి మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం.. ఓర్వకల్లుకు చెందిన కొట్టు వీరాంజనేయులు కుమారుడు యశ్వంత్ (16) ఆదివారం తన ఇంటిపై ఉన్న నీటి ట్యాంకులో నీరు పడుతున్నాడు. ట్యాంకు నిండి నీరు వృథా అవుతోంది. అక్కడే విద్యుత్తు బల్బుకు చెందిన వైరు ఉంది. దాని నుంచి విద్యుదాఘాతం సంభవించి అక్కడికక్కడే మృతి చెందాడు. విద్యార్థి అచ్చంపేటలోని ఓ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. కుమారుడి మృతితో ఆ కుటుంబంలో విషాదం అలుముకుంది.

## విద్యుత్తు నియంత్రికలో రాగితీగ చోరీ

**శావల్యాపురం :** విద్యుత్తు నియంత్రికలోని రాగితీగ చోరీకి గురైన సంఘటన మండలంలోని కారుమంచిలో జరిగింది. స్థానికుల కథనం మేరకు.. నూజండ్ల మండలం జంగాలపల్లికి చెందిన పాలుట్ల అంజమ్మకు, ఆమె కుమార్తె పోతుకూరి శ్రీదేవికి కొంత వ్యవసాయ భూమి ఉంది. దానిలో రెండు విద్యుత్తు మోటార్లు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో శ్రీదేవి పొలంలో ఉన్న విద్యుత్తు నియంత్రికలోని రాగితీగను శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. దీనిపై కుటుంబసభ్యులు సంబంధిత అధికారులకు ఆదివారం ఫిర్యాదు చేశారు.


91.9 FM Vijayawada Eenadu FM 91.9 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

| కార్యక్రమము | ప్రసార వేళలు |
|---|---|
| ఉషోదయం | ఉ. 5 – ఉ. 7 |
| ఈ-మార్నింగ్స్ | ఉ. 7 – ఉ. 11 |
| మాయాబజార్ | ఉ. 11 – మ. 2 |
| సత్యభామ | మ. 2 – సా. 5 |
| లైట్ తీస్కో | సా. 5 – రా. 9 |
| సరదాగా కాసేపు | రా. 9 – రా. 12 |
| మ్యూజికల్ నైట్ | రా. 12 – తె. 5 |

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9701112440


## విద్యుత్తు ఉత్పత్తికి 4,800 క్యూసెక్కులు

**అచ్చంపేట, న్యూస్‌టుడే:** పులిచింతల జలాశయం నుంచి ఆదివారం రాత్రి 9గంటలకు విద్యుత్తు ఉత్పత్తికి 4,800 క్యూసెక్కులు, లీకేజీ ద్వారా మరో 200 క్యూసెక్కులు కలిపి మొత్తం 5,000 క్యూసెక్కులు దిగువకు ప్రకాశం బ్యారేజికి వెళ్తోందని ఏఈఈ రాజు తెలిపారు. ఎగువ నాగార్జునసాగర్ పరివాహక ప్రాంతం నుంచి నీటి చేరిక లేదన్నారు.

## అబ్దుల్ కలాం స్ఫూర్తితోనే 'ఏక్ భారత్.. శ్రేష్ఠ్ భారత్'

నాదస్వర విద్వాంసులు సుభానీ దంపతులను అభినందిస్తున్న పురందేశ్వరి

**ఈనాడు - అమరావతి:** భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితోనే 'ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్' కార్యక్రమాన్ని మోదీ ప్రభుత్వం ప్రారంభించిందని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. పేద కుటుంబంలో జన్మించినా, స్వయం కృషితో ఎదిగి.. దేశ అత్యున్నత పదవైన రాష్ట్రపతిగా పనిచేశారని ఆమె ప్రశంసించారు. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆదివారం విజయవాడలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి పురందేశ్వరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె కలాం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేటకు చెందిన పద్మశ్రీ పురస్కార గ్రహీతలు నాదస్వర విద్వాంసులు సుభానీ దంపతులను సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. డీఆర్‌డీఓ, ఇస్రోల్లో పలు కీలక పదవులు చేపట్టడం ద్వారా దేశ శాస్త్ర, రక్షణ వ్యవస్థ బలోపేతానికి ఎంతో కృషి చేశారన్నారు. భారతదేశ మిసైల్ మ్యాన్‌గా ఖ్యాతి గడించారని, వాజ్‌పేయి ప్రభుత్వ హయాంలో నిర్వహించిన పోఖ్రాన్ అణుపరీక్షల్లో కలాం క్రియాశీలకంగా వ్యవహరించారని వివరించారు. వ్యవసాయాన్ని సాంకేతిక పరిజ్ఞానంతో ఆధునికీకరించడంలో కలాం ముఖ్య భూమిక పోషించారని అన్నారు.

### పార్టీలో పలువురి చేరికలు

# నరసరావుపేట

• నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

**మేమున్నాం.. మీకు తోడుగా..**

(10 AM TO 1 PM)
80085 52561 (నరసరావుపేట గ్రామీణ)
8008145652 (యడ్లపాడు)
9440009293 (వినుకొండ గ్రామీణ)

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

**సమస్య :** మురుగు కాలువల్లో పూడిక తీయక నీరు ముందుకు కదలడం లేదు. దీంతో దుర్వాసన వస్తోంది.
**- చంద్రయ్య,**
**మాజీ సర్పంచి, ఏనుగుపాలెం**

**సమాధానం :** త్వరలోనే సమస్యను పరిష్కరిస్తాం.
**- మోహన్‌చంద్,**
**పంచాయతీ కార్యదర్శి**
**- న్యూస్‌టుడే, వినుకొండ రూరల్**

సమావేశమైన పూర్వ విద్యార్థులు

## వైభవంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

**యడ్లపాడు, న్యూస్‌టుడే :** స్థానిక లూథరన్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన 1978- 79 బ్యాచ్ విద్యార్థులు పూర్వ విద్యార్థిని వేగెశ్న అనూరాధ అధ్యక్షతన ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ హోదాల్లో ఉన్నవారు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. చిన్ననాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. అనంతరం గురువు జోసఫ్, రైటర్ సోమరాజు హనుమంతరావు, సీనియర్ పాత్రికేయులు నిమ్మరాజు చలపతిరావు, ఎడ్ల సునీల్, వైవీ రమేష్‌బాబును సన్మానించారు. పూర్వ విద్యార్థులు ఆలోకం హరిబాబు, యడ్లపాటి వెంకట రమణమూర్తి, పుసులూరి రంగాచారి, బాపట్ల వెంకటనారాయణ, మైదవోలు హనుమంతరావు తదితరులు పర్యవేక్షించారు.

## ఆలయ పునర్నిర్మాణ పనులకు విరాళం

**నరసరావుపేట గ్రామీణ, న్యూస్‌టుడే :** ఇసప్పాలెం మహంకాళి ఆలయ పునర్నిర్మాణ పనులకు ఆదివారం నరసరావుపేటకు చెందిన జి.వెంకటేశ్వర్లు, పద్మావతి దంపతులు రూ.1,00,116 విరాళం అందజేశారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేతులమీదుగా సాయం అందజేశారు. దాతకు ఆలయం తరఫున రసీదు ఇచ్చారు. శరన్నవ రాత్రులను పురస్కరించుకుని అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈవో సుధాకర రెడ్డి మాట్లాడుతూ దాతలకు ఆదాయ పన్ను సెక్షన్ 80జి కింద పన్ను మినహాయింపు ఉంటుందని పేర్కొన్నారు.

దాతకు రసీదు అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు

## డీఏ జీవో ఇవ్వకపోవడం అన్యాయం

**చిలకలూరిపేట పట్టణం :** ఎన్‌జీవో సభలో డీఏ ఇస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి ఇంతవరకు వాటిని ఇవ్వకపోవడం అన్యాయమని ఎన్టీయూ రాష్ట్ర కార్యదర్శి పోటు శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఆ సంఘ ప్రాంతీయ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు జోక్యం చేసుకుని పెండింగ్ డీఏలు చెల్లించాలని కోరారు. జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య, సీనియర్ నాయకుడు చావలి మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 'సాగర్'లోకి తోసేసి ..ప్రమాదంలా చిత్రీకరించి..

### వీడిన వివాహిత మృతి మిస్టరీ

**త్రిపురాంతకం, న్యూస్‌టుడే:** ప్రకాశం జిల్లా మానేపల్లి సమీపంలోని సాగర్ కాలువ వద్ద గల్లంతైన వివాహిత మృతదేహం మిస్టరీ వీడింది. మాయమాటలు చెప్పి భర్తే భార్యను కాలువలోకి నెట్టి, ఆపై ద్విచక్ర వాహనాన్ని కూడా అందులో పడేసి ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. పోలీసులు, బాధిత కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. బొల్లాపల్లి మండలంలోని రామాపురానికి చెందిన పూజల శ్రీనుకు, ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలం సిద్ధన్నపాలేనికి చెందిన కోటేశ్వరి (26)కి ఆరేళ్ల క్రితం వివాహమైంది. వారికి ఇద్దరు పిల్లలున్నారు. కొంతకాలంగా దంపతుల మధ్య మనస్పర్థలు ఉన్నాయి. ఈ క్రమంలో శనివారం పిల్లల్ని ఇంటిలో ఉంచేసి దంపతులిద్దరూ పని మీద వెళుతున్నామని చెప్పి పుల్లలచెరువు మండలంలోని మానేపల్లి వద్దకు వెళ్లారు. భర్త శ్రీను కోటేశ్వరిని సమీపంలోని సాగర్ కాలువ వద్దకు తీసుకెళ్లి అందులోకి నెట్టేశాడు. ఆపై తన ద్విచక్ర వాహనాన్ని కూడా కాలువలోకి పడేసి వచ్చేశాడు. ద్విచక్ర వాహనం అదుపుతప్పి కాలువలో పడి భార్య మృతి చెందిందని, తాను ప్రాణాలతో బయటపడ్డానని బంధువులకు సమాచారమిచ్చాడు. మహిళ మృతదేహాన్ని త్రిపురాంతకం మండలంలోని విశ్వనాథపురం సమీపంలో ఆదివారం గుర్తించారు. పుల్లలచెరువు ఇన్‌ఛార్జి ఎస్సై జి.కోటయ్య వెళ్లి కుటుంబ సభ్యులసాయంతో మృతదేహాన్ని వెలికి తీయించారు. దీనిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## దసరా వేడుకలు ఆరంభం

❖ రూ.2 కోట్లతో పూజా మండపాలు, విగ్రహాలు

❖ విఠంరాజుపల్లిలో ఏర్పాట్లు పూర్తి

**వినుకొండ రూరల్, వినుకొండ, న్యూస్‌టుడే**

మండలంలోని విఠంరాజుపల్లి సాయిబాబా ఆలయం వద్ద శాంతి ఆశ్రమం ట్రస్ట్, హిమాలయ గురూజీ ఆధ్వర్యంలో దసరా నవరాత్రుల ద్వితీయ వేడుకలను రూ.2 కోట్లకు పైగా ఖర్చుతో, 10 విగ్రహాలతో నిర్వహిస్తున్నారు. ఆదివారం నుంచి ప్రారంభమై 24 వరకు వీటిని నిర్వహిస్తారు. ఈ ఏడాది కూడా కోల్‌కత్తా నుంచి విగ్రహాల తయారీదారులు వచ్చి చెరువు మట్టితో పది పూర్తి చేశారు. వర్షం వచ్చినా భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా భారీ ఇనుప కమ్మీలతో షెడ్లు నిర్మించారు. భక్తులకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. పది మండపాలు నిర్మించి పది అమ్మవారి విగ్రహాలు ఏర్పాటు చేసి పది రోజులపాటు 18 హోమ గుండాల వద్ద 72 మంది దంపతులతో మహా చండీయాగం నిర్వహించనున్నారు. అన్ని రోజులు అన్న సంతర్పణ ఉంటుంది. అక్టోబరు 5న ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేస్తారు. 18న అన్నపూర్ణాదేవి అలంకారం రోజున 207 మంది మహిళలు మట్టికుండల్లో పొంగళ్లు చేసి సమర్పిస్తారు. 25న పది విగ్రహాల ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం నిర్వహిస్తారు. కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ నుంచి కళాకారులు పాల్గొంటున్నారు. సర్వ లోక కల్యాణార్థమై ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ ట్రస్టు నిర్వాహకులు తెలిపారు.

అమ్మవారి విగ్రహాలు

నృత్యం చేస్తున్న శివపార్వతుల వేషధారులు

## చారిత్రకం.. వెలుగు ఘనం

**చిలకలూరిపేట పట్టణం, చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే**

చిలకలూరిపేట చౌత్రా సెంటర్‌లోని శ్రీ గంగా పార్వతి సమేత ఉమా మహేశ్వరస్వామి ఆలయం చారిత్రక ప్రాశస్త్యం కలిగి ఉంది. ఈ ఆలయం క్రీ.శ.1764 అప్పటి చిలకలూరిపేట రాజావారు శ్రీ రాజామానూరి పెద వెంకటకృష్ణారావు బహదూర్ నిర్మించారు. ఆలయంలో ఉమా మహేశ్వర స్వామి, గంగాపార్వతి, సుబ్రహ్మణ్యస్వామి, కాలభైరవస్వామి, నవగ్రహ మండపం, నందీశ్వరుడు ఉన్నారు. ఆలయానికి ధూప దీప నైవేద్య కైంకర్యాలకు 9.50 ఎకరాలు ఉంది. 260 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ఆలయంలో వంశపారపర్యంగా వారణాశి వెంకటసుబ్బయ్య వంశస్తులు అర్చకత్వం చేస్తున్నారు. భక్తుల కొంగు బంగారంగా అమ్మవారు విరాజిల్లుతోంది. ఈ ఆలయంలో ఏటా దసరా మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. ఆదివారం నుంచి ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. వారణాశి శరత్‌కుమార్ ఆధ్వర్యంలో వీటిని నిర్వహిస్తున్నారు. లలితా పరమేశ్వరిదేవి, అన్నపూర్ణాదేవి, రాజ్యలక్ష్మిదేవి, శ్రీకాళికాదేవి, గాయత్రిదేవి, సరస్వతిదేవి, దుర్గాదేవి, మహిషాసురమర్దని, రాజరాజేశ్వరి దేవిగా అమ్మవారు భక్తులు దర్శనం ఇవ్వనుంది.

ఉమా మహేశ్వరస్వామి, గంగాపార్వతిదేవి అమ్మవారు

## పౌష్టికాహారం అందజేత

**చిలకలూరిపేట పట్టణం :** మండలంలోని పసుమర్రు గ్రామ సచివాలయం వద్ద దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారాన్ని ఆదివారం అందజేశారు. చైల్డ్ ఫండ్ ఇండియా, లింక్ వర్కర్స్ స్కీమ్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి చిలకలూరిపేట హెల్త్ కేర్ సెంటర్ వైద్యాధికారి ఎస్.భవ్యశ్రీ ఆర్థిక సాయం చేశారు. కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, అద్దంకి శ్రీధర్, తాడిబోయిన వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎండుతున్న పంటలు కాపాడండి

**నరసరావుపేట గ్రామీణ, న్యూస్‌టుడే :** సాగునీరు లేక ఎండిపోతున్న పంటలను కాపాడాలని పీడీఎం రాష్ట్ర నేత వై.వెంకటేశ్వరరావు తెలిపారు. జొన్నలగడ్డలోని పంట పొలాలను ఆదివారం పీడీఎం నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిరప, పత్తి, కంది పంటలు సరైన వర్షాలు లేక ఎండిపోతున్నాయని, దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. జిల్లాలో కరవు పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆరుతడి పంటలకు సాగునీరు ఇచ్చి పంటలను కాపాడాలని కోరారు. నల్లపాటి రామారావు, జి.రామకృష్ణ, బీసీ నేత శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మిరప పొలంలో పీడీఎం నేతలు

## నిఘా నేత్రాల ఏర్పాటు

**శావల్యాపురం :** గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను గుర్తించడానికి దాతల సహకారంతో మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్లల్లో మూడు నిఘా నేత్రాలు ఏర్పాటు చేశామని ఎస్సై టి.తిరుపతిరావు తెలిపారు. ఇప్పటికే వీటిని కొన్ని గ్రామాల్లో గ్రామస్థుల సహకారంతో ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఆయనతో పాటు సిబ్బంది శ్రీనివాసరావు, ఆంజనేయులు తదితరులున్నారు.

## విద్యుత్తు బిల్లుల భారం తగ్గించాలని ప్రజా బ్యాలెట్

**నరసరావుపేట గ్రామీణ, న్యూస్‌టుడే :** ప్రజలపై వివిధ రూపాల్లో మోపిన విద్యుత్తు బిల్లుల భారాన్ని తగ్గించాలని కోరుతూ ఆదివారం స్థానిక స్టేషన్ రోడ్డులోని గాంధీ ఉద్యానం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ప్రజా బ్యాలెట్ నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ ఛార్జీలు పెంచటం సమంజసం కాదని అనేక మంది నిర్ణయాన్ని తెలియజేశారని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు విద్యుత్తు ఛార్జీలు తగ్గిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక హామీని తుంగలో తొక్కారని ఆరోపించారు. స్మార్ట్ మీటర్ల బిగింపు ఉపసంహరించుకోవాలన్నారు. ప్రజా, రైతాంగ వ్యతిరేక విధానాలపై ఆందోళన చేపట్టనున్నట్లు చెప్పారు. తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ అరవిందబాబు, న్యాయవాది సి.జె.ప్రతాప్ తదితరులు దీనికి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైకాపాకు ఇక గడ్డు రోజులే

**తెదేపా నేతల ఉద్ఘాటన ☛ చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా కొనసాగిన రిలే నిరాహార దీక్షలు**

**రొంపిచర్ల, న్యూస్‌టుడే :** రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న వైకాపాకు వ్యతిరేకంగా తెదేపా ధర్మపోరాటం సాగిస్తోందని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. పార్టీ అధినేత చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా రొంపిచర్ల మండలం అన్నవరంలో ఆదివారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షకు వివిధ గ్రామాల తెదేపా నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు. తొలుత దీక్షను అరవిందబాబు, నియోజకవర్గ పరిశీలకుడు మన్నవ మోహన్ కృష్ణ ప్రారంభించారు. డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా చదలవాడ మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజావేదికను కూల్చి విధ్వంసానికి నాంది పలికిందని, చంద్రబాబు అక్రమ అరెస్టుతో అది పరాకాష్ఠకు చేరిందన్నారు. మన్నవ మోహన్‌కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపాకు రోజుల దగ్గర పడ్డాయని, చంద్రబాబు అరెస్టుతో రాష్ట్ర వ్యాప్తంగా పెల్లుబికిన నిరసనలు, దీక్షలతో కార్యకర్తల్లో నూతనోత్తేజం నెలకొందని చెప్పారు. డాక్టర్ కడియాల మాట్లాడుతూ ఆధారం లేని కేసులో తొలుత రూ.3,700 కోట్లు అని, తర్వాత రూ.300 కోట్లని, ఇప్పుడు రూ.27 కోట్లు పార్టీ ఫండ్ వచ్చిందని కాకి లెక్కలు చెప్పటం తప్ప నిరూపించలేక పోయారని పేర్కొన్నారు.

**నరసరావుపేట అర్బన్ :** చంద్రబాబు విడుదల అయ్యే వరకు దీక్షలు కొనసాగిస్తామని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు. తెదేపా కార్యాలయంలో ఆదివారం దీక్షలు కొనసాగించారు. ముందుగా అంబేడ్కర్, ఎన్టీఆర్, కోడెల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ మేము సైతం అంటూ దీక్షలు చేపట్టారు. నేతలు కొల్లి బ్రహ్మయ్య, వాసిరెడ్డి రవీంద్ర, పులిమి రామిరెడ్డి, షేక్ నాగూర్, గుండాల సురేష్, గుత్తా అంకమ్మ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

**నూజండ్ల :** చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని, ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ జంగాలపల్లె, ములకలూరు, త్రిపురాపురాల్లో ఆదివారం చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కట్టెంపూడి బరన్న, సర్పంచి కూచిపూడి చినవెంకటేశ్వర్లు, మందా ఏసు, మరియబాబు, వెంకటేష్, తానిపర్తి బొబ్బిలి పాల్గొన్నారు.

**శావల్యాపురం :** చంద్రబాబు క్షేమంగా బయటకు రావాలని, ఆరోగ్యంగా ఉండాలని మండలంలోని వయ్యకల్లుకు చెందిన గోనుగుంట్ల వెంకట్రావు ఆధ్వర్యంలో తెదేపా నేతలు తెలంగాణలోని మేడారం సమ్మక్క- సారక్క దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమేపల్లి వెంకట్రావు, మాధవరావు, జ్యోతి గురుమూర్తి, కూరపల్లి ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా కారుమంచిలో స్థానిక తెదేపా నేతల ఆధ్వర్యంలో దుర్గాదేవీకి ప్రత్యేక పూజలు చేశారు.

నూజండ్ల: జంగాలపల్లె చర్చిలో ప్రార్థనలు చేస్తున్న తెదేపా నేతలు

అన్నవరంలో దీక్షలో తెదేపా నేతలు, కార్యకర్తలు

## అలరించిన అమ్మ అలంకారాలు

దేవీ శరన్నవ రాత్రులు ప్రారంభం

కోటప్పకొండలో బాలత్రిపుర సుందరిగా

బాల అలంకారంలో రొంపిచర్ల వాసవీ అమ్మవారు

నాదెండ్ల: సాతులూరులో గంగా పార్వతీదేవి

విఠంరాజుపల్లె : శ్రీస్వర్ణ కవచలాంకృత దేవి అలంకరణలో అమ్మవారు

న్యూస్‌టుడే, బృందం : జిల్లాలోని వివిధ గ్రామాల్లోని అమ్మవారి ఆలయాల్లో ఆదివారం దేవి శరన్నవరాత్రుల పూజలు ప్రారంభమయ్యాయి. అమ్మవారు ఆదివారం భువనేశ్వరిదేవి, పార్వతిదేవి తొలిరోజు బాలత్రిపుర సుందరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

చిలకలూరిపేట పట్టణం : దాసరికాలనీలోని కనకదుర్గ

నూజండ్ల: జడ్డావారిపాలెంలోని నీలంపాటి అమ్మవారు

పాతూరులో పార్వతీదేవి

వాసవీ ఆలయంలో బాల అలంకారంలో ..

## వైఎస్సార్ విగ్రహం ఏర్పాటు చేయనీయడం లేదని ఆందోళన

**నరసరావుపేట వ్యవసాయం:** రొంపిచర్లలో వైఎస్సార్ విగ్రహ ఏర్పాటు చేయనీయడం లేదని ఆ పార్టీ నేతలు ఆందోళనకు దిగారు. స్థానికంగా విగ్రహ ఏర్పాటుకు ఆ పార్టీ నేతలు కొంతకాలంగా ప్రయత్నిస్తున్నారు. అయితే దానికి అనుమతులు తెచ్చుకోవాలని అధికారులు చెప్పడంతో తీవ్ర జాప్యమైంది. ఇటీవల ఎమ్మెల్యే గోపిరెడ్డిని కలిసి చెరువుకట్ట సమీపంలో విగ్రహం ఏర్పాటు చేయించాలని విజ్ఞప్తి చేశారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి విగ్రహం ఏర్పాటుకు వైకాపా నేతలు సిద్ధమయ్యారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు విగ్రహ ఏర్పాటుకు అనుమతులు లేవని అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, వైకాపా నేతల మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసులు ససేమిరా అనడంతో వైకాపా నేతలు అద్దంకి-నార్కట్‌పల్లి రాష్ట్రీయ రహదారిపై ధర్నాకు దిగారు. డీఎస్పీ మహేష్, పట్టణ, రూరల్ సీఐలు, ఎస్సైలు సిబ్బందితో అక్కడికి వచ్చి వైకాపా నేతలతో మాట్లాడారు. ఎమ్మెల్యే వచ్చి విగ్రహం ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చే వరకు ధర్నా విరమించమని తేల్చారు. దీంతో డీఎస్పీ విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

ఆందోళన చేస్తున్న వైకాపా నేతలు, మద్దతుదారులు

## రాయితీపై శనగ విత్తనాల పంపిణీ

**ఈపూరు :** మండలంలోని రైతులకు రాయితీపై శనగ విత్తనాల పంపిణీ చేస్తున్నట్లు ఏవో రామినేని రామారావు ఆదివారం తెలిపారు. దీనికోసం అన్ని ఆర్బీకేల్లో 600 క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉంచామని ఆయన చెప్పారు.

నరసరావుపేట : కడియాల వెంకటేశ్వరరావు తదితరుల నిరసన

వినుకొండ రూరల్: చేతులకు రిబ్బన్లు కట్టుకుని..

వినుకొండ: తెదేపా కార్యాలయంలో...

ఈపూరు : అంగలూరులో..

రొంపిచర్లలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద న్యాయానికి సంకెళ్లు పేరుతో తెదేపా నిరసన

రావిపాడులో నిరసన

ప్రదర్శనలో పాల్గొన్న మహిళలు

నూజండ్ల: ములకటూరులో

## న్యాయానికి సంకెళ్లు వేస్తారా?

న్యూస్‌టుడే, బృందం : చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా ఆదివారం రాత్రి న్యాయానికి సంకెళ్లు కార్యక్రమాన్ని నిర్వహించారు. చేతులకు సంకెళ్లు, నల్ల రిబ్బన్లు కట్టుకుని నినాదాలు చేశారు. సైకో పోవాలి..సైకిల్ రావాలి.. బాబు కోసం మేమున్నాం అంటూ నినాదాలు చేశారు. పలువురు తెదేపా ముఖ్యనేతలు పాల్గొన్నారు.

చిలకలూరిపేట ఎన్ఆర్‌టీ సెంటర్‌లోని గీతా రెసిడెన్సిలో..

వినుకొండ: అంబేడ్కర్ విగ్రహం ఎదుట తెలుగు విద్యార్థి సంఘ నేతలు

శావల్యాపురంలో..

నాదెండ్ల: కనపర్రులో...

(c) eenadu

# సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల



మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
సత్తెనపల్లి: 80085 73171
పెదకూరపాడు: 80088 31888
మాచర్ల గ్రామీణ: 80085 73181
గురజాల: 80085 7 3176

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.


## రోడ్డు పనుల పరిశీలన

**క్రోసూరు:** అమరావతి నుంచి బెల్లంకొండ వరకు రూ.149 కోట్ల నిధులతో నిర్మిస్తున్న రెండు వరుసల రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. మండలంలోని ఊటుకూరు గ్రామం వద్ద జరుగుతున్న రోడ్డు పనులను ఆదివారం ఆయన పరిశీలించారు. సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని ఆర్అండ్బీ అధికారులకు సూచించారు.

## రక్తదానంతో ప్రాణదానం

**నకరికల్లు:** రక్తదానం ప్రాణదానంతో సమానమని తెలంగాణలోని దేవరకొండ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి కేవీఎస్ హరీష్‌కుమార్ అన్నారు. ఆదివారం గుండ్లపల్లి ఉర్దూ పాఠశాలలో గుండ్లపల్లి హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి కలాం జయంతి పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. దీన్ని పల్నాడు జిల్లా డీఆర్వో కె.వినాయకంతో కలిసి జడ్జి ప్రారంభించారు. కలాం చిత్రపటానికి నివాళుర్పించారు.

శిబిరాన్ని ప్రారంభిస్తున్న జడ్జి హరీష్, డీఆర్వో వినాయకం



సత్తెనపల్లిలో శ్రీనీలంపాటి లక్ష్మీ అమ్మవారు | స్వర్ణ కవచాలంకృత దుర్గాదేవిగా | శ్రీబాల త్రిపురా సుందరి దేవిగా దుర్గమ్మ | క్రోసూరులో వాసవికన్యక అమ్మవారు | బెల్లంకొండలో పార్వతిదేవి అలంకారం

## దేవీ వైభవం.. మురిసిన భక్త జనం

నర్సింగపాడులో బాలా త్రిపురసుందరిగా.. | పెదమక్కెనలో వనబాలాదేవిగా..

### ప్రారంభమైన శరన్నవరాత్రులు

న్యూస్‌టుడే బృందం:
దేవీ శరన్నవరాత్రులు వైభవంగా ప్రారంభమయ్యాయి. జగన్మాతకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు వివిధ రూపాల్లో దర్శనమిచ్చారు. అమ్మవార్ల అలంకరణ ఆకట్టుకుంది. ఆలయాలను విద్యుత్తు దీపాలతో అలంకరించారు. పలుచోట్ల కుంకుమార్చనలు చేశారు.

పిడుగురాళ్లలో కుంకుమ పూజల్లో పాల్గొన్న మహిళలు

పెదకూరపాడులో బాలాత్రిపుర సుందరిగా అమ్మవారు

శ్రీబుగ్గమల్లేశ్వర ఆలయంలో.. | మాచవరం: ఆర్యవైశ్య కల్యాణ మండపంలో.. | మాచర్లలో అమ్మవారి అలంకరణ | రెంటచింతల: వాసవిమాత అలంకరణ | పాతపాటేశ్వరి ఆలయంలో..

క్రోసూరు మండలం ఉయ్యందనలో.. | మాచవరం: ఎన్టీఆర్ విగ్రహం వద్ద .. | గారపాడులో..

నకరికల్లు మండలం దేచవరంలో.. | సత్తెనపల్లిలో ఎన్టీఆర్ భవన్ వద్ద.. | అమరావతి మండలం లింగాపురంలో..

మాచవరం: పూజలు నిర్వహిస్తున్న తెదేపా నేతలు

## పసుపు దళం.. నిరసన గళం

**న్యూస్‌టుడే, బృందం:** తెదేపా అధినేత చంద్రబాబునాయుడు అరెస్టుపై పార్టీ పిలుపు మేరకు ఆదివారం రాత్రి కార్యకర్తలు, అభిమానులు వినూత్నంగా నిరసన తెలిపారు. వైకాపా ప్రభుత్వం వ్యవస్థలను లోబరుచుకుని రాష్ట్రంలో అరాచకపాలన సాగిస్తుందని దుయ్యబట్టారు. మహిళలు, యువకులు, చేతులకు రిబ్బన్లు, తాళ్లు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు.

### చంద్రబాబు క్షేమంగా ఉండాలని పూజలు:

మాజీ సీఎం చంద్రబాబు అనారోగ్య సమస్యల నుంచి బయటపడి క్షేమంగా జైలు నుంచి రావాలని కోరుకుంటూ మండలంలోని రుద్రవరంలో శ్రీఅభయాంజనేయస్వామి దేవాలయంలో మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ, తెదేపా నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మాచర్లలో తెదేపా నేతలు.. | గంగవరంలో చేతులకు రిబ్బన్లు కట్టుకుని నిరసన | దాచేపల్లిలో దీక్ష

శ్రీవారికి పూజలు చేస్తున్న భక్తులు

## వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయి. మొదటి రోజు శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామిని శ్రీకృష్ణావతారంలో అలంకరించారు. మహిళలు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

పిడుగురాళ్లల్లో కలాం చిత్రపటం వద్ద నివాళి

కలాం విగ్రహం వద్ద స్వామి వివేకానంద చైతన్యభారతి సేవాసంస్థ ప్రతినిధుల నివాళి

## స్ఫూర్తి ప్రదాత కలాం

మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం స్ఫూర్తి ప్రదాత అని వక్తలు పేర్కొన్నారు. ఆయన జయంతి సందర్భంగా పలుచోట్ల ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు నివాళులర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలు కొనియాడారు.

- న్యూస్‌టుడే, బృందం

## నీటి సమస్యపై కాలనీవాసుల ఆందోళన

గురజాల గ్రామీణ, (దాచేపల్లి): దాచేపల్లి నగర పంచాయతీ పరిధి వైఎస్సార్ కాలనీలో బోరు మరమ్మతులకు గురవడంతో పదిరోజులుగా మంచినీటికి ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. అధికారులు, నాయకులకు విన్నవించినా పట్టించుకోవడంలేదని వాపోయారు. బయట నుంచి నీరు కొనాల్సి వస్తుందన్నారు. కాలనీ వాసుల నిరసనతో మున్సిపల్ ఛైర్మన్ సాంబయ్య వెంటనే బోరుకు మరమ్మతులు చేయించారు.

రహదారిపై బిందెలతో నిరసన తెలుపుతున్న కాలనీవాసులు

## బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి

సత్తెనపల్లి: ఐకమత్యంతో అన్నింటా అగ్రగామిగా బీసీలు నిలవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బి.శ్రీను అన్నారు. పట్టణంలో ఆదివారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐక్యతతోనే హక్కుల సాధన సులువవుతుందన్నారు. బీసీ సంక్షేమ సంఘం పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడిగా కంటు వెంకట్రామయ్య(కంకణాలపల్లి), జిల్లా కార్యదర్శిగా గుంజి విజయకుమార్(గోగులపాడు)ను ఏకగ్రీవంగా ఎన్నుకుని నియామకపత్రాలు అందజేశారు.

ధ్రువపత్రాలు అందజేస్తున్న సంఘ రాష్ట్ర, జిల్లా బాధ్యులు

## చేతుల శుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

క్రోసూరు, న్యూస్‌టుడే: చేతులు శుభ్రం చేసుకోవటం వల్ల ఆరోగ్యవంతులుగా ఉండవచ్చని ఈవోపీఆర్డీ శివరామయ్య అన్నారు. అంతర్జాతీయ చేతుల పరిశుభ్రత దినోత్సవం పురస్కరించుకుని గ్రామాలలో ఆదివారం చేతుల పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. చేతులు శుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు, అంగన్‌వాడీ, ఆరోగ్య, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

గుడిపాడులో చేతుల శుభ్రతపై అవగాహన

## నేత్ర వైద్య శిబిరానికి స్పందన

మాచర్లగ్రామీణ, న్యూస్‌టుడే: వాసవీక్లబ్ ఆఫ్ చెన్నకేశవ ఆధ్వర్యంలో నంద్యాల శాంతిరామ్ మెడికల్ కళాశాల సహకారంతో పట్టణంలోని మెడికల్ అసోసియేషన్ భవనంలో జరిగిన నేత్ర వైద్య ఉచిత శిబిరానికి స్పందన లభించింది. పలువురు కంటి వైద్యనిపుణులు దృష్టి పరీక్షలు నిర్వహించారు. 180మంది హాజరుకాగా 70 మందిని ఆపరేషన్ నిమిత్తం నంద్యాల శాంతిరామ్ మెడికల్ కళాశాలకు తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. క్లబ్ అధ్యక్షుడు ఓరుగంటి చెన్నకేశవరావు, చుండూరు వెంకటేశ్వర్లు, నరసింహారావు, అర్జునరావు, నాగేశ్వరరావు, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### చల్లగుండ్ల ట్రస్టు ఆధ్వర్యంలో..

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పిల్లుట్లరోడ్డులోని షాదీఖానాలో గురజాలకు చెందిన చల్లగుండ్ల శ్రీనివాసరావు సహకారంతో శంకర కంటి ఆసుపత్రి, చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్టు వారు ఆదివారం ఉచితంగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. దీన్ని ప్రముఖ వైద్యులు రావిపాటి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. 360 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా వారిలో 168 మందికి కంటి శుక్లముల శస్త్రచికిత్సలు చేయాలని వైద్యులు నిర్ధారించారు. శస్త్రచికిత్సలు పెదకాకాని కంటి ఆసుపత్రిలో చేస్తారని వైద్యులు చల్లగుండ్ల శ్రీనివాసరావు చెప్పారు.

శిబిరాన్ని ప్రారంభిస్తున్న వైద్యులు రావిపాటి వెంకటేశ్వర్లు

## ముత్యాలమ్మ తల్లికి బోనాలు

మాచవరం, న్యూస్‌టుడే : మండలంలోని వేమవరంలో ఆదివారం ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. మహిళలు పొంగలు చేసి, అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. గ్రామస్థులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి వేడుకలో ప్రత్యేక పూజలు చేశారు.

బోనాలతో ఊరేగింపుగా వెళుతూ..

## పూర్వ విద్యార్థుల సందడి

సత్తెనపల్లి: శరభయ్య గుప్తా హైందవోన్నత పాఠశాలలో 1974-75లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు సందడి చేశారు. కుటుంబ సభ్యులతో సమ్మేళనానికి హాజరయ్యారు. సంఘ స్వర్ణోత్సవ వేడుకల్ని 2025లో ఘనంగా నిర్వహించాలని, పూర్వ విద్యార్థుల నిధిని ఏర్పాటు చేసి తమతో చదువుకున్న వారిలో పేదరికంతో బాధపడుతున్న కుటుంబాల్ని ఆదుకోవడంతోపాటు పాఠశాలలు, వృద్ధాశ్రమాల నిర్వహణకు సాయమందించాలని నిర్ణయం తీసుకున్నారు. పూర్వ విద్యార్థుల కమిటీ ఛైర్మన్, విశ్రాంత హెచ్ఎం జక్కుల లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో వివిధ కార్యక్రమాల్ని నిర్వహించారు.

పూర్వ విద్యార్థులు

## సీఎం జగన్ తీరుతో ప్రజలకు ఇబ్బందులు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: సీఎం జగన్ అవలంభిస్తున్న విధానాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ అన్నారు. పట్టణంలో ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా రక్షణభేరి పాదయాత్రలో ఆయన మాట్లాడారు. విద్యుత్తు ఛార్జీలను విపరీతంగా పెంచారని, ఆర్టీసీ బస్సు ఛార్జీలు, పెట్రోల్, డీజిల్ ధరలు, నిత్యావసర సరకుల ధరలు దేశంలోనే ఎక్కడాలేని విధంగా ఏపీలో ఎక్కువగా ఉన్నాయన్నారు. పట్టణంలోని ముస్లింపేట, దోబీఘాట్, క్రిస్టియన్‌పేట ప్రాంతాల్లో సీపీఎం నాయకులు పాదయాత్ర నిర్వహించారు. రవిబాబు, విమల, దుర్గారావు, హరిపోతురాజు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలో క్రమశిక్షణ అలవరచుకోవాలి

మాట్లాడుతున్న కల్నల్ సీఎస్ సిద్దూ

పిడుగురాళ్ల: విద్యార్థి దశలో క్రమశిక్షణ అలవరుచుకోవటానికి ఎన్‌సీసీ దోహదపడుతుందని 25వ ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ సీఎస్ సిద్దూ చెప్పారు. ఆదివారం పట్టణ శివారులోని తిరుమల ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల ప్రాంగణంలో పదిరోజుల పాటు ఎన్‌సీసీ శిక్షణ శిబిరం జరగనుంది. దీన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. వివిధ ప్రాంతాల నుంచి 690 మంది క్యాడెట్లు శిబిరానికి హాజరయ్యారు. ఎస్.ఎం.విజయ్ మెహితే, జే.వి.రావు, ఇమ్మానియల్ రాజు, నాగరాజు, నాగార్జున, చినకోటేశ్వరరావు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలు పట్టని ప్రభుత్వం

మాదల(ముప్పాళ్ల), న్యూస్‌టుడే : గ్రామాల సమస్యల్ని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఏపూరి గోపాలరావు విమర్శించారు. మండలంలోని మాదలలో ఆదివారం సీపీఎం పోరుయాత్ర నిర్వహించారు. యాత్రలో భాగంగా ప్రజా సమస్యల్ని తెలుసుకుని వాటి పరిష్కారానికి ఉద్యమిస్తామన్నారు. బాలకృష్ణ, జాలయ్య, సైదాఖాన్, నాగమల్లేశ్వరరావు, తదితరులున్నారు.

## 'ముస్లిం మైనార్టీలు అండగా నిలవండి'

సత్తెనపల్లి: నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి కృషి చేశానని.. వచ్చే ఎన్నికల్లోనూ తనకు అండగా నిలవాలని మంత్రి అంబటి రాంబాబు కోరారు. వైకాపా కార్యాలయం వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి, మిర్చి యార్డు ఛైర్మన్ రాజనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక

సత్తెనపల్లి: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని టి.సాయి నాగ మహేశ్వరి స్కూల్‌గేమ్స్ అండర్-14 రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. వచ్చే నెల రెండో వారంలో విశాఖపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో మహేశ్వరి ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించనుంది. విద్యార్థిని పాఠశాల హెచ్ఏం మాధవీలత, పీడీలు సునీత, శివగోవర్ధన, ఉపాధ్యాయినులు అభినందించారు.

## 'రైతాంగానికి సాగునీరు అందించాలి'

మాచవరం, న్యూస్‌టుడే: వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రస్తుతం సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయని, వెంటనే కాలువలకు సాగునీరు విడదల చేయాలని తెలుగు రైతు విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు దున్నా చెన్నయ్య డిమాండ్ చేశారు. ఆదివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి అంబటి రాంబాబు ఇటీవల సాగర్ కుడికాలువ పరిధిలోని రైతులు, అరుతడులు కింద పంటలు సాగుచేసుకోమని చెప్పారని గుర్తు చేశారు. ప్రస్తుతం పంటలు బెట్టకు వచ్చాయని, అరుతడులు కింద సాగునీరు విడదల చేయాలని కోరారు.

## సోలార్ వెలుగులేవి?

"సూర్యరశ్మిని ఒడిసిపట్టి విద్యుత్తు అవసరాలు తీర్చుకునేందుకు ఉద్దేశించిన సోలార్ పరికరాలు పనిచేయట్లేదు. వాటి నిర్వహణను చాలాకాలంగా మరిచిపోయారు. దీంతో చెంతనే వెలుగులకు అవకాశమున్నా చీకట్లో విద్యార్థినులు ఇబ్బంది పడాల్సి వస్తోంది. మరోవైపు విద్యుత్తు ఛార్జీల ఖర్చు భరించాల్సి వస్తోంది. రూ.లక్షల ప్రజాధనం వెచ్చించి సమకూర్చిన పరికరాలు నిరుపయోగంగా మారాయి.

న్యూస్‌టుడే, సత్తెనపల్లి

### నిరుపయోగంగా పరికరాలు

జిల్లాలో 24 కేజీబీవీలు ఉండగా తొమ్మిది విద్యాలయాల్లో తొలివిడతగా వీటిని గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేశారు. నిర్వహణ సరిగ్గాలేక చాలాచోట్ల మూలకు చేరాయి. కేజీబీవీల్లో ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు ఉచిత వసతితో కూడిన విద్యాబోధన అమల్లో ఉంది. ఒక్కో విద్యాలయంలో సుమారు రూ.4లక్షలు విలువ చేసే సోలార్ పరికరాల్ని ఏర్పాటు చేశారు. 2కేవీ ఇన్‌వర్టర్, 20 ప్యానెళ్లు, 150 ఏఎస్ బ్యాటరీలు 8 చొప్పున ఏర్పాటు చేశారు. కొంతకాలం అవి బాగానే పనిచేశాయి. నిర్వహణ, పర్యవేక్షణ లేక మూలనపడ్డాయి. సాధారణంగా ఒక్కో కేజీబీవీకి నెలకు రూ.15వేలు నుంచి రూ.25 వేలు వరకు విద్యుత్తు బిల్లు వస్తుంది. అదే సోలార్ వినియోగిస్తే రూ.1500 నుంచి రూ.3వేలు లోపు బిల్లు వస్తుంది. విద్యుత్తు ఆదాతోపాటు నిరంతర సరఫరాకు అవకాశం ఉంటుంది. సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాల్లో ముప్పాళ్ల, నకరికల్లు, రాజుపాలెం, క్రోసూరు, బెల్లంకొండ మండలాల్లో సోలార్ పరికరాల్ని కేజీబీవీల్లో ఏర్పాటు చేశారు. ముప్పాళ్లలో ప్యానెళ్లు, ఇన్‌వర్టర్ బాగానే ఉండగా బ్యాటరీలు పనిచేయట్లేదు. గత నాలుగేళ్లుగా కొత్తవి సమకూర్చడం లేదు. క్రోసూరులో సోలార్ పరికరాలన్నింటిని తీసేసి వేరేచోట పెట్టారు. ఇక్కడా బ్యాటరీల సమస్య ఉంది. మిగిలినచోట కూడా ఇలాంటి సమస్యలే ఉన్నాయి. సోలార్‌తో విద్యుత్తు కోతలకు ప్రత్యామ్నాయ అవకాశాలు ఉన్నా వాటిని సద్వినియోగం చేసుకోవడంలో వెనుకబాటుపై దృష్టి సారించాల్సిన అవసరముంది. సోలార్ వ్యవస్థ సక్రమంగా పనిచేసేందుకు అవసరమైన వాటిపై పర్యవేక్షక అధికారులకు నివేదిక అందించినట్లు కేజీబీవీల ప్రత్యేకాధికారులు 'న్యూస్‌టుడే' బృందంతో చెప్పారు.

పనిచేయని బ్యాటరీలు

ముప్పాళ్ల కేజీబీవీలో నిరుపయోగంగా సోలార్ ప్యానెళ్లు

## మేనల్లుడిపై గొడ్డలితో దాడి.. తీవ్రగాయాలు

క్రోసూరు, న్యూస్‌టుడే: మండలంలోని బయ్యవరంలో ఇద్దరి మధ్య వివాదం నెలకొని ఆదివారం దాడి జరిగింది. కుర్రా రామాంజి తల్లి వెంకాయమ్మ, నాయనమ్మ వెంకటరత్నంపై అతని మేనమామ దొడ్డా వెంకటేశ్వర్లు పదిరోజుల క్రితం దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. వారు గుంటూరులోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయమై వెంకటేశ్వర్లును ఆదివారం రామాంజి ప్రశ్నిస్తుండగా వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో గొడ్డలితో రామాంజి తలపై అతను దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడిని సత్తెనపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పాల్‌రవీందర్ తెలిపారు.

## గడ్డి వాములు దగ్ధం

తాళ్లచెరువు(అచ్చంపేట) న్యూస్‌టుడే: తాళ్లచెరువులో ఆదివారం మధ్యాహ్నం జరిగిన అగ్నిప్రమాదంలో ఏరువ ధామస్ రెడ్డికి చెందిన వరిగడ్డి వాములు దగ్ధమయ్యాయి. ఘటనలో నాలుగు ఎకరాల్లోని వరిగడ్డి కాలిపోయిందని బాధితుడు తెలిపారు. క్రోసూరు అగ్నిమాపక కేంద్రం ఇన్‌ఛార్జి నాగులు, సిబ్బంది మంటలు అదుపులోకి తెచ్చారు.

(c) eenadu